ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ రాజకీయ కుట్రే

● బీఆర్ఎస్ నాయకులు ● కవిత అరెస్ట్‌కు నిరసిస్తూ నల్ల జెండాలతో నిరసన, రాస్తారోకో

కోదాడ : కోదాడ ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్న యువజన నాయకులు శ్రావణ్, రామారావు

మునగాల : పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్, అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చివ్వెంల : బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న పార్టీ శ్రేణులు

సూర్యాపేట టౌన్, మార్చి 16 : ఎమ్మెల్సీ కవిత అరెస్ట్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు శనివారం జిల్లా వ్యాప్తంగా నిరసనలు, రాస్తారోకోలు, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనాలు చేశారు. జాతీయ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్‌ల కుట్రలో భాగమే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్ట్ అని సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌ను బలహీన పరిచేందుకు, పార్టీని నాయకులను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. యావత్ తెలంగాణ సమాజం అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ సూర్యాపేట పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నల్ల జెండాలతో నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ కాంగ్రెస్‌తో కలిసి ఎన్ని పన్నాగాలు పన్నినా వెనుకడుగు వేసేది లేదన్నారు. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ అని తామంతా ప్రాణ త్యాగాలకు కూడా సిద్ధమేనని తెలిపారు. కాంగ్రెస్ ఏమి చేయలేక మోదీతో చేతులు కలిపి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎవరికి లొంగదని, కవితను విడుదల చేసే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, జడ్పీటీసీ జీడి భిక్షం, పార్టీ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు, బీఆర్ఎస్ నాయకులు సుంకరి రమేశ్, ఆకుల లవకుశ, బంటు చొక్కయ్య, గుండగాని నాగభూషణం, అనిల్‌రెడ్డి, సయ్యద్, షకీల్, శ్రావణ్, మహిళా నాయకులు సల్మా, కరుణశ్రీ, అంజమ్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

నేరేడుచర్ల : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సురేశ్‌బాబు

ఆత్మకూర్.ఎస్ : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరసింహారావు నేతృత్వంలో నెమ్మికల్‌లో సూర్యాపేట-దంతాలపల్లి రహదారిపై రాస్తారోకో చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : ఎంపీపీ స్నేహలత, మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి నేతృత్వంలో తిరుమలగిరిలో జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

తుంగతుర్తి : మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య

నాగారం : మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దిరాల : వైస్ ఎంపీపీ శ్రీరాంరెడ్డి నేతృత్వంలో మండల కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నూతనకల్ : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్లయ్య నేతృత్వంలో మండల కేంద్రంలో ధర్నా చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : జడ్పీటీసీ జగన్ నేతృత్వంలో హుజూర్‌నగర్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేసుల రాజీతో ప్రశాంతత

● సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

హుజూర్‌నగర్ ,మార్చి 16 : కేసుల రాజీతోనే ఇరువర్గాలకు మానసిక ప్రశాంతత లభిస్తుందని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజీ మార్గమే రాజమార్గమన్నారు. సమస్యలను సామరస్యంగా పరిష్కారించుకోవడం ద్వారా ఇరువర్గాల మధ్య స్నేహాభావం పెంపొందుతుందన్నారు. లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులు 1,850, వివిధ కేసుల్లో జరిమానాల ద్వారా రూ.4,95,000 ప్రభుత్వ ఖజానాకు జమ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చల్లా కృష్ణయ్య, కమతం నాగార్జున, సత్యనారాయణ, న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, రాఘవరావు, నరసింహారావు, సురేశ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

అంబేద్కర్ నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

● ఎమ్మెల్యే మందుల సామేల్
● తుంగతుర్తిలో అంబేద్కర్ భవనం ప్రారంభం

తుంగతుర్తి, మార్చి 16 : బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ.కోటితో నిర్మించిన అంబేద్కర్ నూతన భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి వ్యక్తి విద్యకు ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే జీవితంలో ఉన్నతంగా స్థిరపడుతాడన్నారు. రానున్న రోజుల్లో రెండు నూతన గదులను నిర్మించి, చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రజలంతా ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ ప్రభాకర్, ఏఈఓ కృష్ణమూర్తి, తాసీల్దార్ చామ ల రమణారెడ్డి, ఎంపీడీఓ భీమ్‌సింగ్ నాయక్, మండలాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, తిరుమల ప్రగాడ కిషన్‌రావు, మడ్డి కృష్ణమూర్తి, పెండెం రామ్మూర్తి, ప్రవీణ్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు, అజయ్‌కుమార్, రంగరాజుయాదవ్, గుండగాని మహేందర్ గౌడ్, ముత్తిలింగం, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబా పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

● డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మినిస్ట్రీ డాక్టర్ రవీంద్రనాయక్

పీహెచ్‌సీలో బీపీ ఆపరేటర్ మిషన్‌ను పరిక్షిస్తున్న డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మినిస్ట్రీ డాక్టర్ రవీంద్రనాయక్

చివ్వెంల, మార్చి 16 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారితో పాటు సిబ్బంది సైతం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ మినిస్ట్రీ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. ఆస్పత్రి గదులతో పాటు పరిసర ప్రాంతాలను, రికార్డులను తనిఖీ చేశారు. పారిశుధ్యంతో పాటు రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ కోటాచలం, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చంద్రశేఖర్, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ భవాని, హెల్త్ సూపర్‌వైజర్ సిరోమణి పాల్గొన్నారు.

రైతులకు నూతన సాంకేతికతను అందివ్వాలి

● అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ మల్లారెడ్డి

గరిడేపల్లి : గడ్డిపల్లి కేవీకేలో మాట్లాడుతున్న మల్లారెడ్డి

గరిడేపల్లి, మార్చి 16 : రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు శాస్త్రవేత్తలు కృషి చేయాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం పాలెం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం.మల్లారెడ్డి అన్నారు. మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన శాస్త్రీయ సలహా సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు స్థానికంగా ఎదురవుతున్న సమస్యలను అధిగమిస్తూ అధిక దిగుబడులను పొందేందుకు అవసరమైన విధానాలను ఎప్పటికప్పుడు వివరించాలన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలపై ప్రోత్సాహం, సమగ్ర వ్యవసాయ విధానాలు, సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి జి.శ్రీధర్ రెడ్డి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమాధికారి టి.నాగయ్య, డీడీఎం నాబార్డ్ వినయ్‌కుమార్, సూర్యాపేట ఉద్యాన అధికారి వి.జగన్, కేవీకే ఇన్‌చార్జి పీసీ దొంగరి నరేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మల్లీశ్వరి, గ్రీన్‌క్రాస్ ఎన్‌జీఓ పీసీ రాంబాబు, సలహా సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

'రంగారెడ్డి మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు'

గరిడేపల్లి, మార్చి 16 : బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన రంగారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. రంగారెడ్డి గుండెపోటుతో మృతిచెందగా శనివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట హుజూర్‌నగర్ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, నాయకులు మేకల శోభన్‌బాబు, బానోతు వెంకటేశ్వర్లు, నాగరాజు, వెంకటేశ్వర్లు, సైదానాయక్, నారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

కావలెను
TS RTC కోదాడ మరియు మిర్యాలగూడ డిపోలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఎలక్ట్రీషియన్ మరియు వెల్డర్ కావలెను. అర్హత టెన్త్ క్లాస్ మరియు ఐటిఐ, జీతం+EPF and ESI కలదు. Cell: 7730805327.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
మరిన్ని వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులి: 9182777638

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి : ట్రైనీ ఐపీఎస్ రాజేశ్‌మీనా

ఎర్కారంలో పోలీస్ కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

సూర్యాపేట రూరల్, మార్చి 16 : పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలంతా సహకరించాలని ట్రైనీ ఐపీఎస్ రాజేశ్ మీనా కోరారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముందస్తు చర్యగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలు జరుగకుండా ఉండేందుకు మండల పరిధిలోని ఎర్కారం, బాలెంల గ్రామాల్లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, సివిల్ పోలీస్ సిబ్బంది శనివారం పోలీస్ కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ రవి, రూరల్ సీఐ సురేందర్ రెడ్డి, ఎస్ఐ బాలునాయక్ పాల్గొన్నారు.

ఏపీ మీడియా కో-ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు పదవీ కాలం పొడిగింపు

సూర్యాపేట, మార్చి 16 (నమస్తే తెలంగాణ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మీడియా కో-ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న జిల్లాకు చెందిన వర్రెల్లి వెంకటేశ్వర్లు పదవీ కాలం మరో ఏడాది పొడిగించబడింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. 2019లో ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెంకు చెందిన వెంకటేశ్వర్లును ఏపీ ప్రభుత్వ మీడియా కో-ఆర్డినేటర్‌గా నియమించారు.

తెలంగాణ చెరువుల పునరుద్ధరణ తర్వాత పల్లెల్లో వచ్చిన సాంస్కృతిక విప్లవం, ఆర్థిక, సాంఘిక, పునరుజ్జీవనంపై రాష్ట్ర వ్యాప్తంగా ఊరూరా తిరిగి తరిమళ్లను, మత్తడి దుంకిన చెరువుల సదృశ్యాలను ఎత్తిపట్టుకుని 'పిట్టవాలిన చెట్టు' పుస్తకంగా రాశారు. చెంచుల జీవితాల మీద మరణం అంచున అనే పుస్తకం రాశారు.

చేనేత ఉత్పత్తులను ఆదరించాలి : మున్సిపల్ చైర్పర్సన్ ప్రమీల

ప్రదర్శనలో చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ ప్రమీల

కోదాడ, మార్చి 16 : చేనేత ఉత్పత్తులను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో భావన రుషి చేనేత హస్తకళ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించి మాట్లాడారు. చేనేత కళాకారులను తోచిన విధంగా ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వస్త్ర ప్రదర్శన నిర్వాహకుడు ఓరుగంటి పాండు విజయలక్ష్మి పాల్గొన్నారు.

తిరుమలగిరికి చేరిన బీసీ మహా పాదయాత్ర

తిరుమలగిరి, మార్చి 16 : చట్ట సభల్లో బీసీలకు వాటా కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నుంచి తలపెట్టిన పాదయాత్ర శనివారం తిరుమలగిరికి చేరుకున్నది. ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ.. జనాభా దామాషా ప్రకారం బీసీలకు అన్ని రంగాల్లో వాటా కల్పించాలన్నారు. యాత్ర సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గ్రామమైన ఖిలాశాపూర్ చేరుకుని అక్కడ ముగింపు సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తన్నీరు రాంప్రభు, కొత్తగట్టు మల్లయ్య, నరేందర్, సిద్దేశ్వర్, వనజ, వనిత, సతీశ్, వెంకటస్వామి పాల్గొన్నారు.

సూర్యాపేట డివిజన్ తాపీ పనివార్ల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

బొడ్రాయిబజార్, మార్చి 16 : సూర్యాపేట డివిజన్ తాపీ పనివార్ల సంఘం అధ్యక్షుడిగా జిల్లా కేంద్రానికి చెందిన వల్దాస్ శ్రీనివాస్(రెబల్) ఎన్నికయ్యారు. శనివారం బ్యాలెట్ పద్ధతిలో నిర్వహించిన ఎన్నికలో ఉపాధ్యక్షుడిగా ఇరుగుదిండ్ల అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా కోట శ్రవణ్, సహాయ కార్యదర్శిగా కుంచం రవి, కోశాధికారిగా పోలగాని భిక్షంగౌడ్ అత్యధిక ఓట్లతో గెలుపొందారు.

మద్దిరాల భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీ

మద్దిరాల, మార్చి 16 : తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయూ) మండల కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మరికంటి ఉపేందర్, కార్యదర్శిగా బర్పటి శ్రీనివాస్‌తో 15 మందితో కూడిన పూర్తి కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గోపయ్య, మాతంగి ఉప్పలయ్య, వెంకటయ్య, నాగరాజు, కిరణ్ పాల్గొన్నారు.

అర్వపల్లి ఎస్ఐగా యాకూబ్

బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్ఐ యాకూబ్

అర్వపల్లి, మార్చి 16 : అర్వపల్లి ఎస్ఐగా యాకూబ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట నుంచి బదిలీపై ఆయన అర్వపల్లికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన మహేంద్రనాథ్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గరిడేపల్లి, మార్చి 16 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని మర్రికుంట గ్రామ సమీపంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మఠంపల్లి మండలంలోని బిల్యానాయక్‌తండాకు చెందిన ధరావత్ నవీన్ (22) బైక్‌పై సూర్యాపేటకు వెళ్తున్నాడు. మండలంలోని మర్రికుంట గ్రామ సమీపంలో గల మూలమలుపు వద్దకు రాగానే ఎదురుగా సూర్యాపేట వైపు నుంచి గరిడేపల్లి వైపునకు వస్తున్న కారును నేరుగా ఢీకొట్టినట్లు తెలిపారు. దాంతో నవీన్ తలకు గాయాలు కాగా చికిత్స కోసం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు పేర్కొన్నారు.

వైద్యం వికటించి బాలుడి మృతి

హుజూర్‌నగర్, మార్చి 16 : వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన ఘటన శనివారం జరిగింది. గరిడేపల్లి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన లోడంగి సాయి కృష్ణ, శిరీషాలకు ఇద్దరు మగ పిల్లలు. పెద్ద కొడుకు సిద్ధార్థ (5) శుక్రవారం జ్వరం, వాంతులతో బాధపడుతుండగా చికిత్స కోసం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిర ఆస్పత్రికి తీసుకొచ్చారు. చికిత్స నిర్వహిస్తుండగా శనివారం ఉదయం చనిపోయాడు. వైద్యం వికటించడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళన నిర్వహించారు.

ఆర్థిక సాయం

నాగారం, మార్చి 16 : నాగారం గ్రామానికి చెందిన గూడెపు బాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మండల కేంద్రంలోని గోపాల ఆవాసంలో ఎస్సారెస్పీ కాల్వను పరిశీలించారు. వరి పంట పొట్ట దశలో ఉన్నందున కాళేశ్వరం నీళ్లతో రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కూరం వెంకన్న, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుక సైదులు, మహిళా నాయకురాలు మహేశ్వరి పాల్గొన్నారు.

దర్గాలో విధుల నిర్వహణకు అధికారులు సహకరించాలి

● జాన్‌పహాడ్ దర్గా ముతావలీలు

సమావేశంలో మాట్లాడుతున్న జానపహాడ్ దర్గా ముతావలీల వారసులు

బొడ్రాయిబజార్, మార్చి 16 : నాలుగు వందల ఏండ్లుగా జానపహాడ్ దర్గాకు తమ తాత, ముత్తాతలు ముతావలీలుగా వ్యవహరించారని, 1989లో వక్ఫ్‌బోర్డు స్వాధీనం చేసుకున్న తర్వాత తమను దర్గాలోకి రానివ్వకపోవడంతో కోర్టును ఆశ్రయించగా హైకోర్టు తమను ముతావలీలుగా నిర్ధారిస్తూ తీర్పు ఇవ్వడం హర్షణీయమని జాన్‌పహాడ్ దర్గా హక్కుదారులు మహ్మద్ గులా రసూల్, మహ్మద్ అబ్దుల్ హన్నన్ అన్నారు. శనివారం సూర్యాపేటలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దర్గా ముతావలీలుగా నిర్ధారిస్తూ కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హైకోర్టు న్యాయవాదులు మహ్మద్ ఖురేషి, వంశీధర్‌రెడ్డి, భార్గవికి కృతజ్ఞతలు తెలిపారు. దర్గా వారసులం అయినప్పటికీ తమను దర్గా మీదకు రానివ్వకుండా తీవ్ర వివక్ష చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కోర్టు తీర్పు ఇచ్చిందని అధికారులు సహకరించి దర్గాలో తాము విధులు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ పెద్ద హైమద్ హుస్సేన్ ముతావలిగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో మహ్మద్ హుస్సేన్, మహ్మద్ అలీ, మహ్మద్ ఖాలేద్, మహ్మద్ అబ్దుల్ హైఖతిరి పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

● సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ

నాగారం, మార్చి 16 : వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చి, ఎంపీ టికెట్ కేటాయించాలని తెలంగాణ వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలకుంట్ల బాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెరలను విస్మరించడం బాధకరమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వడ్డెరలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర వెంకన్న, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండుగుల సైదులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేశ్, తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరగదిండ్ల అంజయ్య, జిల్లా కార్యదర్శులు లక్ష్మణ్, నాగరాజు, ఉద్యోగ విభాగం జిల్లా అధ్యక్షుడు కళింగం పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ కళావతి

నూతనకల్, మార్చి 16 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కళావతీసంజీవరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. పీహెచ్‌సీని అభివృద్ధి చేసుకునేందుకు అంతా కలిసి ముందుకు సాగుదామన్నారు. ఆస్పత్రి అభివృద్ధి, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఆశ్రితరెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలి

● షీ టీమ్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

సూర్యాపేట సిటీ, మార్చి 16 : విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను చేరుకోవాలని షీ టీమ్స్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం షీ టీమ్ ఆధ్వర్యంలో స్పందన డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సోషల్ మీడియా, సైబర్ నేరాల నివారణ వంటి పలు అంశాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. మహిళ రక్షణకు షీ టీమ్ పటిష్టంగా పని చేస్తున్నదని విద్యార్థులు సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు, అధికారుల దృష్టికి తేవాలని సూచించారు. సైబర్ మోసాలపై గుర్తైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని, వేదింపులపై డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపల్ సైదారావు, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఇల్లందు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పందనపు కృష్ణమూర్తి**, S